## 41 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి

*20 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేత*



**దశ, హయత్‌నగర్:** హయత్‌నగర్‌లోని వినాయక్ నగర్ కాలనీలో పీపుల్స్ సర్వీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 41 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఇది సంస్థ నిర్వహించిన నాల్గవ బ్యాచ్ అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్ హాజరై శిక్షణ పూర్తి చేసిన 20 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సారిక, హేమలత, దీపిక, సంతోషి మాట్లాడుతూ ఇంటి వద్ద ఖాళీగా ఉండే మహిళలకు ఉపాధి నైపుణ్యాలు కల్పించి, వారు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఉచిత టైలరింగ్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపుల్స్ సర్వీస్ సంస్థ ప్రతినిధులతో పాటు సురక్ష సేవా సంఘం సభ్యుడు పిల్లి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్‌రెడ్డికి ఘన సన్మానం



**దశ, నార్కెట్‌పల్లి:** నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గాయం శ్యాంసుందర్‌రెడ్డిని ఆయన చిన్ననాటి సహచరులు ఘనంగా సన్మానించారు. 1995-96 బ్యాచ్‌కు చెందిన క్లాస్‌మేట్స్ కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాయం శ్యాంసుందర్‌రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1995-96 బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి స్నేహితులు, క్లాస్‌మేట్స్ పాల్గొని తమ ఆత్మీయతను చాటుకున్నారు.

## జననేత రాంరెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

❖ *పాల్గొన్న రాంరెడ్డి గోపాల్ రెడ్డి*

**దశ, కామేపల్లి:** రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా, పండుగలా నిర్వహించారు. ఆదివారం కామేపల్లి మండలం, పాతలింగా ల గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ కమిటీ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి వేడుకలకు హాజరై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి రాంరెడ్డి చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దమ్మలపాటి సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడిబోత్ గోపిరెడ్డి, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిన్ని రమేష్ బాబు, కామేపల్లి మండల సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి



❖ *ఎమ్మెల్యే మల్‌రెడ్డికి కాలనీవాసుల వినతి.*

❖ *డ్రైనేజీ, రోడ్లు, పార్కు అభివృద్ధికి హామీ.*

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పసుమాముల గ్రామం శ్రీనగర్ కాలనీ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కాలనీలో ప్రభుత్వ అభివృద్ధి పనులు జరగలేదని, డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పార్కు అభివృద్ధి వంటి సమస్యలు పరిష్కారం కాక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేసి, అవుట్‌లెట్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, మిగిలిన అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్షించి కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చైతన్య, జనరల్ సెక్రటరీ యాకూబ్ పాషా, జాయింట్ సెక్రటరీ హెచ్‌డీఎఫ్‌సీ శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, ట్రెజరర్ అరవింద్, కమిటీ సభ్యులు వెంకటరమణ, రామకృష్ణ, నాగరాజుగౌడ్, కోటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## గురుకులాల్లో పార్ట్‌టైం ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా బ్యూరో:** జిల్లాలోని గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పార్ట్‌టైం అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో మొత్తం 31 పార్ట్‌టైం పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు . ఇందులో డిగ్రీ లెక్చరర్లు,జూనియర్ లెక్చరర్లు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు , ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు పోస్టులు ఉన్నాయి. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 7 సాయంత్రం 3 గంటలలోపు పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అలాగే జూలై 8న ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు డెమో తరగతికి తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.



## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక నూతన మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు

**దశ,మణుగూరు :** పినపాక మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పేరం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన మండల అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేలా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండలానికి చెందిన ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' విజయవంతానికి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు




❖ *పెద్ద అంబర్‌పేట్, కుంట్లూరు డివిజన్లలో ప్రత్యేక కేంద్రాలు*

**దశ, పెద్ద అంబర్ పేట :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ఓటర్లకు మెరుగైన సేవలు అందించేందుకు నాగోల్ సర్కిల్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట్, కుంట్లూరు డివిజన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ సంపత్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హెల్ప్ డెస్క్‌లలో ప్రధాన ఉద్యోగులతో పాటు సహాయకులను నియమించారు. కుంట్లూరు డివిజన్‌కు ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ బి. రమాదేవిను ప్రధాన అధికారిగా, సిస్టమ్ అసిస్టెంట్ సి.హెచ్. రమేష్ను సహాయకుడిగా నియమించారు. పెద్ద అంబర్‌పేట్ డివిజన్‌కు ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ వి. హరికుమార్ను ప్రధాన అధికారిగా, ఇన్‌వార్డ్ అసిస్టెంట్ కృష్ణవేణిను సహాయకురాలిగా నియమించారు. ఎస్ఐఆర్ పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించబోమని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ సంపత్ సూచించారు.

హెల్ప్ డెస్క్ సంప్రదింపు వివరాలు

కుంట్లూరు డివిజన్

బి. రమాదేవి (ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్): 96401 05630

సి.హెచ్. రమేష్ (సిస్టమ్ అసిస్టెంట్): 70131 38436

పెద్ద అంబర్‌పేట్ డివిజన్

వి. హరికుమార్ (ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్): 80196 45019

కృష్ణవేణి (ఇన్‌వార్డ్ అసిస్టెంట్): 73370 95483

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




❖ *కనీస వేతనం రూ.18,000 వేలు ఇవ్వాలి*

❖ *బిఎల్‌వో డ్యూటీల నుండి మినహాయించాలి*

❖ *అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి*

❖ *ఏఐటియుసి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.ఝాన్సీ రాణి*

**దశ, కామేపల్లి :** ఎన్నికల సమయంలో అంగన్వా డీలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ (ఏఐటీయూసీ) యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.ఝాన్సీరాణి కోరారు. ఆదివారం కామేపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీ లకు వేతనాలను పెంచుతానని హామీ ఇచ్చారని, ఆ హామీ నేటి వరకు అమలు కాలేదని తెలిపారు.కనీస వేతనం రూ.18,000 వేలు ఇవ్వాలని, బిఎల్‌వో డ్యూటీలు అంగన్వాడీలకు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే అందించాలని కోరారు. ఐసిడిఎస్ ను రెగ్యులరైజ్ చేయాలని, టీచర్లకు, హెల్పర్లకు ప్రతినెల 1వ,తేదీన వేతనాలు అందించి ఆదుకోవాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10,00,00 లక్షలు అందించాలని అన్నారు.డ్యూటీ లో కానీ,ఆరోగ్య సమస్యలతో ఉద్యోగం కోల్పోయిన వారి కుటుంబంలో తక్షణమే ఉద్యోగం కల్పించాలని అన్నారు.అంగన్వా డీ కేంద్రాలకు ప్రభుత్వం టాయిలెట్స్,త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల యూనియన్ అధ్యక్షురాలు వి.ఆదిలక్ష్మి, కార్యదర్శి మాలోత్ లక్ష్మి, హెచ్.కమల,బి.చంద్రకళ, కె.భాగ్యమ్మ,బేబీ,లక్ష్మి,మంగమ్మ, ఉషారాణి, వి.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు కందాళ పరామర్శ

❖ *బాధితులకు అండగా ఉంటామని భరోసా*

**దశ, నేలకొండపల్లి:** మండలంలోని చెన్నారం గ్రామంలో ఇటీవల కుటుంబ పెద్దలను కోల్పోయి విషాదంలో ఉన్న పలువురు కుటుంబాలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైన సమయంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కొక్కిరేణి వెంకటయ్య కుటుంబం, తోళ్ల నాగయ్య కుటుంబం, రేసు భారతమ్మ కుటుంబం, కమధన కిషన్‌రావు కుటుంబాలను పరామర్శించిన ఉపేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు మనోధైర్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి మధుసూదన్‌రావు, కిలారి వెంకన్న, కోదాడ శ్రీను, అవుట మధు, రౌత్ గోపాల్‌రావు, చాగంటి కిషన్‌రావు, చెకూరి గురవయ్య, తోళ్ల రవి, తోళ్ల శ్రీను, నెల్లూరు రవి, తోళ్ల నాగేశ్వరరావు, గంజికుంట్ల నాగార్జున, షేక్ అబ్బల్, పుల్లయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పరిశీలన చేసిన రైల్వే బోర్డు చైర్మన్

**దశ, హైదరాబాద్:** రైల్వే బోర్డు చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ తెలంగాణ పర్యటనలో భాగంగా కాజీపేట్ రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తో పాటు చర్లపల్లి టెర్మినల్‌ను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. జిల్లాకు చేరుకున్న సతీష్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కాజీపేట్‌లో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి కార్యక్రమాలు, రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పురోగతి, మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా రైల్వే బోర్డు చైర్మన్ కాజీపేట్‌లోని రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి, నిర్మాణం, ఉత్పత్తి సామర్థ్యం, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో చర్చించారు. అనంతరం జనగాం అమృత్ స్టేషన్, ఇరిసెట్ (IRISET), సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శించిన ఆయన, సంబంధిత ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. అలాగే రైల్వే అధికారులతో సమావేశమై వివిధ అభివృద్ధి పనుల అమలు, సేవల మెరుగుదలపై సమగ్రంగా చర్చించారు. ఈ పర్యటనలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డా. ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.



03
జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
సోమవారం 06-07-2026





WWW.DASHANEWS.COM

# ప్రమాదాలకు నిలయంగా లారీ యార్డు...

❖ రహదారి విరువైపులా లారీలు పార్కింగ్..
❖ పట్టించుకోని అధికారులు..





**దశ, బూర్గంపాడు:** బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లారీ యాడ్ ప్రాంతం ప్రమాదాలకు తెలియక మారిందని పలు ప్రయాణికులు వాపోతున్నారు. ఈ లారీ యార్డ్ జాతీయ రహదారి ఆనుకొని ఉండటంతో నిత్యం వేల సంఖ్యలో పలు వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉన్నాయి. లక్ష్మీపురం గ్రామంలో ఐ టి సి పేపర్ బోర్డుకి సంబంధించిన పలు గోడములు , పలు ఫ్యాక్టరీలు ఉండటంతో ఈ ప్రాంతం నుండి రవాణా జరిగే లారీలు నిత్యం వందల్లో ఉండటం,లారీ యార్డు కూడా గ్రామంలో ఉండటం ఎప్పుడు చూసినా లారీ యార్డు నిండి జాతీయ రహదారి రోడ్డు విరువైపులా సుమారు 100 లారీల వరకు పార్కింగ్ చేసి ఉండటంతో ఈ ప్రాంతం నుండి రాకపోకలు సాగించే పలు వాహనాలకు అంతరాయం ఏర్పడి ఎన్నో ప్రాణాలు పోయే ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోనే కర్ర స్టాక్ పాయింట్ ను కూడా ఏర్పాటు చేయడంతో సుధూర ప్రాంతాల నుండి ఐటిసి బిపిఎల్ కొచ్చే లారీ లలో కర్రను దిగుమతి చేసుకుంటూ ఉంటారు. దిగుమతి అయక్రమంలో రోడ్డు విరువైపులా కర్ర లారీలు పార్కింగ్ చేయడంతో రోడ్డుని ఆక్రమించి లారీలు ఉండటంతో గంటలకు కొద్ది ట్రాఫిక్కుకు అంతరాయం కలిగిన సందర్భాల్లో కూడా అనేక ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్కు అంతరాయం కలిగినప్పుడు 108 వాహనాలు కూడా ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి పేషంట్ల ప్రాణాలు కూడా తీవ్రతమైన సంఘటనలు ఉన్నాయని పలువురు వాదిస్తున్నారు. లక్ష్మీపురం గ్రామం ఇండస్ట్రియల్ ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రమాదాలకు నిలయంగా మారటం బాధాకరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లారీ యార్డ్ ప్రాంతం రోజురోజుకు ప్రమాదాలు పెరిగి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని వాహనదారులు అధికారులు తీరుపై మండిపడుతున్నారు.

సంబంధిత అధికారులు రోడ్డు మీద ఉన్న లారీలు ఫోటోలు తీసుకుని చిన్నపాటి జరిమానాలు విధించి వెళ్ళటమే తప్ప ఎలాంటి పరిష్కారం చూపలేదని ప్రజలు పండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ట్రాఫిక్ ను నియంత్రించి రోడ్డు విరువైపులా వాహనాలను నిల్పకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

.... పార్కింగ్ సంబంధించిన స్థలంలోనే లారీలను పార్కింగ్ చేయాలి.. భూర్గంపాడు ఎస్ఐ మెడ ప్రసాద్ ని దశ దినపత్రిక వివరణ కోరగా ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని లారీ యార్డ్ తదితర ప్రాంతాలే కాకుండా సారపాక ప్రాంతంలో కూడా పార్కింగ్ ప్రాంతంలోనే లారీలను పార్కింగ్ చేయాలని లేనిపక్షంలో చర్యలు చేపడతామన్నారు. జాతీయ రహదారి ఇరువైపులా పార్కింగ్ చేస్తున్న విషయం పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు ఉన్న ప్రతి ఒక్కరు వాహన పత్రాలతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే పాయం..



**దశ బూర్గంపాడు:** చెన్నకేశవరెడ్డి - స్రవంతి రెడ్డి నిశ్చితార్థ వేడుకలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు. భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల అక్షయ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి - సత్యవతి దంపతుల కుమారుడు చెన్నకేశవరెడ్డి స్రవంతి రెడ్డిల నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఇరు కుటుంబాలతో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, అభిమానులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతులకు సహకార సేవలు అమోఘం..

*సర్పంచ్ మంద నాగరాజు*



**దశ బూర్గంపాడు:** సహకార సంఘం నుండి రైతులకు అనేక సేవలు అందిస్తుందని భూర్గంపాడు సర్పంచ్ నాగరాజు అన్నారు. ఆదివారం సహకార సే సమృద్ధి సహకార వారోత్సవాల సందర్భంగా బూర్గంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు లో భాగంగా సహకార అంశాల పై వ్యాస రచన , క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ నాగరాజు గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా అవగాహన సదస్సు లో పాల్గొన్న విద్యార్థులకు పెన్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు , డీసీసీబీ మేనేజర్ వసుమతి , డైరెక్టర్ బొల్లు రవి , సంఘ సెక్రటరీ ప్రసాద్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పార్టీ సభ్యత్వాలపై బీఆర్ఎస్ సమీక్ష



**దశ,మణుగూరు(టౌన్ ):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగల రాజేందర్ పాల్గొని నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, కుంటా లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, యాదగిరి గౌడ్, అడప అప్పారావు, తురక రాంకోటి, సకిని బాబురావు, దర్శనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆహ్వానం



**దశ,మణుగూరు :** సోమవారం జరగనున్న మణుగూరు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు, ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై రావూఫ్ కలిసి ఎమ్మెల్యేను కలసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.



## భద్రాద్రి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అడుగులు ముందుకు.. సీతంపేట, సుజాతనగర్ ప్రాంతాలు అనుకూలం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ఉన్న అడ్డంకులు తొలగుతున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలోని సీతంపేట, సుజాతనగర్ ప్రాంతాలు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు శనివారం లేఖ రాసినట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు విడుదల చేశారు. గతంలో ప్రతిపాదించిన రెండు ప్రాంతాల్లో ఒకటి సాంకేతికంగా, మరొకటి ఆర్థికపరంగా అనుకూలంగా లేకపోవడంతో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు ముందుకు సాగలేదని మంత్రి తెలిపారు. అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ సూచనల మేరకు స్వతంత్ర సాంకేతిక సంస్థ రాజ్ టెక్నాలజీస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. జిల్లాలోని ఆరు ప్రాంతాలను పరిశీలించిన సంస్థ భూమి లభ్యత, భూతల స్వరూపం, రన్‌వే దిశ, ఎత్తు పరిమితులు, పర్యావరణ పరిస్థితులు, రవాణా సౌకర్యాలు తదితర అంశాలను అధ్యయనం చేసి, సీతంపేట, సుజాతనగర్ ప్రాంతాల్లో మొత్తం 667 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్ట్‌కు అనువుగా గుర్తించినట్లు తెలిపారు.

## సోషల్ మీడియా సమాజంపై ప్రభావం భద్రాచలంలో రాష్ట్రస్థాయి సెమినార్

❖ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో కార్యక్రమం
❖ జిల్లా, డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకారం – జర్నలిస్టులందరికీ ఆహ్వానం



**దశ, బూర్గంపాడు:** డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సమాజంపై చూపుతున్న ప్రభావం, సమాచార ప్రసారంలో వేగం, తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర వంటి కీలక అంశాలపై విస్తృత చర్చ జరిపేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూజే ఐజే యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 8 (బుధవారం) ఉదయం 10 గంటలకు భద్రాచలంలోని అక్షయ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించబడుతుంది. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి వ్యక్తి జీవితంలో భాగంగా మారిన నేపథ్యంలో, దాని సానుకూల, ప్రతికూల ప్రభావాలు, ప్రజల్లో మీడియా విజ్ఞానం పెంపు, ఫేక్ న్యూస్‌ను గుర్తించే విధానాలు, బాధ్యతాయుత సమాచార వినియోగం, జర్నలిస్టుల పాత్ర, డిజిటల్ మీడియా భవిష్యత్తు వంటి సమకాలీన అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. వి. రమణారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ , సబ్ కలెక్టర మృనాల్ శ్రేష్ట, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అరుణ్ కుమార్, ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్,హెచ్ ఆర్ జి ఎం శ్యామ్ కిరణ్, తదితర ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొని ప్రసంగించనున్నారు.

సెమినార్ అనంతరం టీడబ్ల్యూజే (ఐజేయు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీతో పాటు డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

## మిడ్ డే మీల్స్ వర్కర్లకు మెస్ చార్జీలు పెంచాలి: సీఐటీయూ



**దశ,మణుగూరు:** కొత్త మెనూ అమలుకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచడంతో పాటు, ఎన్నికల హామీ ప్రకారం మిడ్ డే మీల్స్ వర్కర్లకు నెలకు రూ.10 వేల వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరులోని శ్రామిక భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మిడ్ డే మీల్స్ వర్కర్ల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎన్. శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో 70 నుంచి 80 మంది మిడ్ డే మీల్స్ వర్కర్లు పనిచేస్తున్నారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,000, కేంద్ర ప్రభుత్వం రూ.1,000 మాత్రమే అందిస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వర్కర్లకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. మరోవైపు కొత్త మెనూ పేరుతో వారానికి మూడు కోడిగుడ్లు,రాగి మాల్ట్,ఖిచిడీ,సాంబారు, పప్పు, కూరగాయలతో కూడిన భోజనం అందించాలని ప్రభుత్వం ఆదేశిస్తోందని, అయితే అందుకు తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రస్తుతం ప్రాథమిక విద్యార్థికి రూ.6.40, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థికి రూ.10.70 మాత్రమే కేటాయించడం వల్ల వంట ఖర్చులు భరించడం కష్టంగా మారిందన్నారు. సరుకుల కొనుగోలుకు అప్పులు చేసి, ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదలయ్యే వరకు వడ్డీలు చెల్లిస్తూ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కొత్త మెనూకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, ఉచిత గ్యాస్, డ్రెస్ కోడ్, వంట పాత్రలు, అవసరమైన సరుకులను నేరుగా అందించాలని, అలాగే మిడ్ డే మీల్స్ వర్కర్లకు బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌కే బేగం, మునెమ్మ, సరిత, సరోజిని, చంద్రకళ, సారక్క, పుష్ప, సదలమ్మ, సీత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎఫ్ఏఈఈ 8వ అఖిల భారత మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పోరిక బలరాం నాయక్

**దశ,అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని గౌతమి నగర్ తరంగిణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎంప్లాయీస్ 8వ అఖిల భారత మహాసభలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో అణుశక్తిరంగ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. ఉద్యోగుల హక్కులు,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ఎఫ్ఏఈఈ సేవలను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అలాగే అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని ఎంపీ పోరిక బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏఈఈ జాతీయ, రాష్ట్ర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఉద్యోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.